


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

ఆదివారం 14 సెప్టెంబర్ 2025 5 పేజీలు




## స్థానిక ఎన్నికలలో బీజేపీ టికెట్ కోసం

# అన్ని పార్టీల నాయకులు ప్రయత్నిస్తున్నారు

### - ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్




**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి అధ్యకతన సేవా పక్షం జిల్లా కార్యాశాల ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థలన్నీ బీజేపీ కైవసం చేసుకుంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు. అన్ని పార్టీల నాయకులు బీజేపీ టికెట్ కోసం క్యూ కడుతున్నారని, గెలుపు గుర్రాలకే టికెట్ ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలువదు అని స్వయంగా ఫోన్స్ చేస్తున్నారు కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితి లేదు మాకు బీజేపీ టికెట్ ఇవ్వండి అని మోర పెట్టుకుంటున్నారు ఇందూరు అన్ని స్థానాల్లో బీజేపీ కైవసం చేసుకుంటుంది కార్యకర్తలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ప్రతి ఒక్కరికి సముచిత న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, మహిళా (మిగతా 2లో)

# దాబాల్లో మద్యం..... తాగి ఊగడమే లక్ష్యం

### - రోడ్డు ప్రమాదాలతో వీధిన పడుతున్న కుటుంబాలు

**సూర్య వేల్పూర్**



మండలంలోని జాతీయ రహదారికి అలాగే పల్లెటూరు వెళ్లే దారులపై మండల కేంద్రంలో ఉన్న దాబా హొటల్లో నిత్యం మద్యం సేవిస్తూ ఇబ్బందికర పరిస్థితులను కల్పిస్తున్నారు. అయితే ముఖ్యంగా ధాబాల్లో ఆర్డర్ పై వండి పెట్టాల్సింది పోయి సీట్టింగ్ చేయించి మందుబాబులకు మందు కూడా సప్లై చేయడంతో ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా మారిపోయింది. రాత్రి 9 గంటల వరకు దాబాలు కలకలలాడుతూ మద్యం సేవిస్తున్న వారు రోడ్డుపైకి వచ్చి ప్రమాదాన్ని కొని తెచ్చుకోవడం పరిపాటిగా మారింది. అదేవిధంగా గ్రామాల్లోని ఆరు బయట మద్యం సేవిస్తూ నాన అంగం సృష్టిస్తున్న వ్యక్తులపై కొరడా జల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒకపక్క సిపి సాయి చైతన్య ధాబా హొటళ్లపై మెరుపు దాడులు చేయించి మద్యాన్ని సేవించకుండా కాపాడే ప్రయత్నం చేశారు. కానీ దాబా హొటల్లు కొనసాగించేవారు భయానికే భయాన్ని సృష్టిస్తున్నారు. అలాగే ఆరుబయట మద్యం సేవించడానికి అనువైన స్థలాలను ఏర్పాటు చేసుకొని మాంసం విందులతో పేకాటతో జల్సా చేస్తున్నారు అయితే వేల్పూర్ మండలంలోని ఎక్కడెక్కడ సిట్టింగ్లో జరుగుతున్నాయని విషయం తెలుసుకోవాలంటే డ్రోన్ ద్వారా వారి స్థలాలను గుర్తించి కట్టడి చేయాల్సిన పరిస్థితి ఎంతైనా ఉంది. ఒకవైపు పోలీస్ శాఖ వారించిన పెడ చెవిన పెట్టడం పరిపాటిగా మారింది. దాబా హొటల్లో మద్యం సేవించి రోడ్డు ప్రమాదాలకు గురై మరణించిన వారి సంఖ్య పదుల సంఖ్యలో చేరుతూ వారి కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని మిగులుస్తుంది. దాబా హొటల్లో కట్టడి చేసిన పోలీసులు లోపల ఉన్న గ్రామాల్లో కూడా పర్యవేక్షణ చేసి ఆరుబయట మద్యం సేవిస్తున్న వారిని పట్టుకుని కేసులు నమోదు చేసినట్లయితే కొంతమేర ప్రమాదాలు తగ్గించిన వారవుతారు. ఇక పేకాట స్థావరాల తంతు కొనసాగుతూనే ఉంది ఎక్కడ పేకాడుతే అక్కడికి మందు మద్యం సరఫరా చేయడానికి (మిగతా 2లో)

## వర్షాల వల్ల దెబ్బతిన్న వైకుంఠధామం రోడ్డును

# వెంటనే పనులు ప్రారంభించాలి

### - జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలో పర్యటించి భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న హౌసింగ్ బోర్డ్ వైకుంఠ ధామం యందు అత్యవసరంగా ఏర్పాటు చేయబడుతున్న రోడ్డు పనులను మరియు వాటర్ సప్లై ఫిల్టర్ బెడ్ ను సందర్శించి వెంట ఉన్న ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు రెవెన్యూ అధికారుల కు వెంటనే అత్యవసరంగా పునరుద్ధరణ పనులను చేపట్టవలసిందిగా ఆదేశించినారు. అలాగే అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించవలసిందిగా మరియు తాత్కాలిక మరమ్మతులు వెంటనే చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలనిఆదేశించినారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వీణ, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి మున్సిపల్ ఇంజనీర్ శంకర్, వేణు ప్రసాద్, కామారెడ్డి డిప్యూటీ తహసిల్దార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య ఎఫెక్ట్






# ప్రమాదకరంగా చిన్న పూల్ బ్రిడ్జి

### - భయాందోళనలో ప్రయాణికులు

2లో

**సూర్య నిజాంసాగర్**



# అంతర్‌రాష్ట్ర దొంగ అరెస్ట్

- కారు రెండు తులాల బంగారం స్వాధీనం
- నిందితులు రాజస్థాన్‌లో జైలు శిక్ష అనుభవించారు
- కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

2లో

# తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి

**-బిజెపి మండల అధ్యక్షుడు క్రాంతి**

**సూర్య,లింగంపేట్**



సెప్టెంబర్ 17న నిర్వహించే తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ అన్నారు. శనివారం లింగంపేట్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావే శంలో అయన మాట్లాడారు తెలంగాణ పేరు మీద పార్టీ పెట్టి 9 ఏళ్ళు అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించ కుండా మరో నిజాంలాగ కెసిఆర్ చరిత్రలో మిగిలిపోతే,కాంగ్రెస్ పార్టీ గెలిచి సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించ లేకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారిగా ప్రకటించే చిత్తశుద్ధి లేకుండా పోయిందంటే మీ రెండు ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తు రాజకీయ పబ్బం గడపడమేనని విమర్శించారు. మీకు రాజకీయంగా సమాధానం చెప్పడానికి ప్రజలు తెలంగాణలో సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దత్తు రాములు,జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్ల రామచంద్ర చారి, బీజేవైఎం మండల అధ్యక్షుడు మార్గం రజనీకాంత్,ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు ఆంద్యాల ఉదయ్,మండల ప్రధాన కార్యదర్శి ఆకుల విష్ణువర్ధన్,మార్గం సుభాష్,తిరుమల నరేష్, మండల సీనియర్ నాయకులు చేపూరి పోశెట్టి,బిజెపి నాయకులు వడ్ల ఎల్లేశం,మోతె మల్లయ్య,భూత్ అధ్యక్షులు సంతోష్,బొల్లు గణేష్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో చేరిన గ్రామ పాలనా అధికారులు..!

**- డిప్యూటీ తాసిల్దార్ కర్ణం శ్రీనివాస్**

**సూర్య,ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలో 24 మంది జీపీవో (గ్రామ పాలనా అధికారులు)లు విధుల్లో చేరారని డిప్యూ టీ తహసీల్దార్ కర్ణం శ్రీనివాస్ శుక్రవారం సాయ ంత్రం సూర్య మేజర్ న్యూస్ తో తెలిపారు .ఆయ న మాట్లాడుతూ క్లస్టర్ల వారీగా.. జంగమాయిప ల్లికి యాటకారి సాయిలు, రుద్రారం కు బంగారి బస్వయ్య, మత్తమాలకు హన్మాండ్లు, బ్రాహ్మణపల్లి కి తాటి రాజు, మాచాపూర్ కు గారెబోయిన అచ్యుత, దేవునిపల్లి, మల్లయ్యపల్లి కి బర్ల హన్మాండ్లు, రేపల్లెవాడ, దావల్మల్కపల్లి, సఫల్పూర్ కు సత్తయ్య, వెంకటాపూర్ అగ్రహారం, మీసన్పల్లికి మంద ప్రవీణ్, భిక్నూర్, శివ్వా పూర్ కు సంతోష్ కుమార్, తిమ్మాపూర్ కు కుమార్, గండిమా సానిపే టకు బాశెట్టి సుధీర్ కుమార్, జాన్కంపల్లి ఖుర్దుకు గుం టి సాయిరాం, అడ్విలింగాల్ కు గోప్కివార్ రాములు, హాజీపూర్ కు నదుల ప్రవీణ్, లక్ష్మాపూర్, కొట్టాల్ కు కావేటి దేవరాజ్, తిమ్మారె డ్డికి షేక్ ఇస్మాయిల్, అన్నాసాగర్, దావల్ మల్కాపల్లి,కి సావిత్రి, వెంకటా పూర్,



వెల్లుట్ల పేటకి వల్లూరి గంగారాం, వెల్లుట్ల1కు గొల్ల భాస్కర్, లింగా రెడ్డిపేట కు కొంపల్లి రమేశ్, సో మార్పేట్, మౌలాన్ కేడ్ కు,హక్కుల రాజు, ఎల్లారెడ్డి-3కి దాసరి రాజ నర్సు, ఎల్లారెడ్డి-2కుకె.హన్మాండ్లు, ఎల్లారెడ్డి-1కు సుంకరి శ్రీనివాస్ జీపీవోలుగా వ్యవ హరిస్తారని డిప్యూటీ తహసీల్దార్ కర్ణం శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం నుంచి విధులు నిర్వహిస్తారని తెలిపారు.

# దాబాల్లో మద్యం.... తాగి ఊగడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఒక వ్యక్తిని నియమించుకోవడం అనేది విస్మయానికి గురి చేస్తుందో చెప్పకనే చెప్పవచ్చు. అదేవిధంగా గ్రామాల్లో ఉన్న డాబాల్లో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బందికర పరిస్థితులను కల్పిస్తున్నారు. నడిరోడ్డు పైనే దాబాల్లోకి వచ్చేవారు కారు బైకులు నిలపడంతో అటువైపు వెళ్లడానికి ప్రజలు జంకుతున్నారు. ఎందుకంటే తాగిన మైకంలో ఏం చేస్తారో అనేది భయభ్రాంతులకు గురవుతున్నారు. డాబా హోటల్లో మద్యం కట్టడి చేయడానికి పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలకు దిగినట్లయితే వారిపై కేసులు నమోదు చేసినట్లయితే ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉంటాయని ప్రజల అభిప్రాయపడుతున్నారు.

# స్థానిక ఎన్నికలలో బీజేపీ టికెట్ కోసం అన్ని పార్టీల నాయకులు ప్రయత్రిస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు ప్రతి రంగంలో బీజేపీ ప్రభుత్వమే కృషి చేస్తోంది. తెలంగాణలో కూడా అదే విధంగా బీజేపీ జెండా ఎగరబోతుంది" అని తెలిపారు.జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీ బలం. సేవ, సమర్పణ భావంతో ప్రతి ఇంటికి బీజేపీ సిద్ధాంతాలను తీసుకెళ్లాలి. సేవా పక్షంలో భాగంగా ప్రతి బూత్ స్థాయిలో కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అని అన్నారు.కార్యక్రమంలో పసుపు బోర్డు చేర్మెన్ పల్లె గంగారెడ్డి రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి,జిల్లా ప్రదాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, న్యాలం రాజు, ఉపాధ్యక్షులు రాంచందర్, పాలేపు రాజు, నర్సారెడ్డి,జిల్లా, నగర, మండల స్థాయి నాయకులు, పాల్గొన్నారు.

# వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**సూర్య- బిక్కనూర్**



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన ప్రజలకు, రైతులకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి చెప్పారు. మండల కేంద్రానికి చెందిన జాగీర్ సింగ్ అనే వ్యక్తి మూడు రోజుల క్రితం భారీ వర్షాల కారణంగా గోడకూలి మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పార్టీ నాయకులతో కలిసి పరామర్శిం చారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాటిపా ముల విజయ్ కుమార్ గౌడ్ బాధిత కుటుంబానికి మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.జాగీర్ సింగ్ కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి, సొసైటీ డైరెక్టర్ సాజిద్ పార్టీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిలో.... నవజాత శిశువు మృతి

**- కుటుంబ సభ్యుల ఆందోళన**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లాలోని తాడువాయి మండలం కు చెందిన అఖిల( 22) ఈనెల 12వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు , సిజేరియన్ చేయమని బంధువులు కోరినప్పటికీ వైద్యులు పట్టించుకోకుండా నార్మల్ డెలివరీకి ప్రయత్నించారు , దీంతో శిశువు మృతి చెందిందని కుటుంబ సభ్యులు తీవ్ర వేదనకు గురయ్యారు ,కుటుంబ సభ్యులు ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని బంధువుల ఆరోపిస్తూ శుక్రవారం రాత్రి 1:30 వరకు ఆసుపత్రిలో ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులకు పోలీసులు న్యాయం చేస్తామని చెప్పి విరివింపజేశారు

# ప్రమాదకరంగా చిన్న పూల్ బ్రిడ్జి

## - భయాందోళనలో ప్రయాణికులు

**సూర్య నిజాంసాగర్**

నిజాంసాగర్ మండల కేంద్రానికి సమీపంలో ఉన్న చిన్న పూల్ బ్రిడ్జి ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నిజాంసాగర్ ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు రావడంతో ప్రాజెక్టు గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. నీటిని విడుదల చేయడంతో చిన్న పూలు బ్రిడ్జి పై నుండి నీరు వెళ్ళాయి.నీటి ప్రవాహం వేగానికి చిన్న పూలు బ్రిడ్జి సైడ్ వాళ్లకు ఉన్న ఇనుప రాడ్లు విరిగిపోయి నీటిలో కొట్టుకపోయాయి. బ్రిడ్జి సైడ్ లకు రెండు వైపులా ఉన్న ఇనుప రాడ్లు కొట్టుకపోవడంతో ఈ రోడ్డు గుండా ప్రయాణించే విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రయాణికులు భయాందోళనతో ప్రయాణిస్తున్నారు. అచ్చంపేట్ మోడల్ స్కూల్ వెళ్లే విద్యార్థులు ఈ బ్రిడ్జి పై నుండే పాఠశాలకు రాక పోకలు కొనసాగిస్తున్నారు .రోడ్డు బాగాలేక పోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఏదైనా వాహనం స్లిప్ అయి పడిపోతే ప్రయాణికులు బ్రిడ్జి కింద పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.ఈ బ్రిడ్జి మీదుగా జవహర్ నవోదయ విద్యాలయం, అచ్చంపేట్, లింగంపల్లి, మర్పల్లి బ్రాహ్మణపల్లి, ఆరేడు ఆరేపల్లి, గ్రామాల ప్రజలు నిజాంసాగర్ మండల కేంద్రానికి రాకపోకలు కొనసాగిస్తున్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఎలాంటి ప్రమాదాలు జరగకముందే ఉన్నతాధికారులు స్పందించి మునుపటి లాగా బ్రిడ్జి సైడ్ వాళ్లను తిరిగి త్వరగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కారు నంబర్ ప్లేట్ మార్చి తాళం వేసిన ఇండ్లను దోపిడీ చేస్తున్న రాజస్థాన్ కు చెందిన అంతరాష్ట్ర దొంగను అరెస్ట్ చేసి రిమాండ్ పంపి రెండు తులాల బంగారం, సెల్ఫోన్, షిఫ్ట్ కారు స్వాధీనం చేసుకున్నట్లు కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర విలేకరులతో తెలిపారు. గత నెల 25న అర్ధరాత్రి సమయంలో జరిగిన దొంగతనం గురించి మాసిరెడ్డి శివ రెడ్డి అనే వ్యక్తి కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని అతను తన భార్య పిల్లలతో కలిసి ఉంటున్నాడని గత నెల 25 నాడు రాత్రి 8 గంటలకు ఇంటికి తాలము వేసి వేములవాడ రాజరాజేశ్వర పుణ్యక్షేత్రానికి దర్శనము కొరకు వెళ్ళాడని మరునాడు నాడు ఉదయం తిరిగి వచ్చి చూసే సరికి ఇంటి గేటు డోర్ తాళాలు పగలగొట్టి, ఇంట్లోని బంగారు నగలను ఎవరో గుర్తు తెలియని దొంగలు రాత్రి సమయంలో దొంగిలించినారని ఫిర్యాదు చేయగా టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి చాకచక్యంగా విచారణ చేసి దొంగను పట్టుకున్నారని తెలిపారు. తన ఆదేశంతో కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి పర్యవేక్షణలో కామారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ సిసిఎస్ ఇన్స్పెక్టర్ ల సారధ్యంలో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి కేసులో దొంగను పట్టుకున్నట్లు తెలిపారు. ఈ రోజు ఉదయం కామారెడ్డి హౌసింగ్ బోర్డు కాలనీలో ఒక వ్యక్తి ఒక కారులో అనుమానాస్పదంగా తిరుగుతూ, తాళం వేసిన ఇండ్ల వద్ద తన కారు ఆపుతూ, అట్టి ఇండ్లను పరిశీలిస్తున్నాడని సమాచారం రాగా, కామారెడ్డి టౌన్ పోలీసులు అక్కడికి వెళ్లి అనుమానాస్పద వ్యక్తిని కారుతో సహా పట్టుకొని విచారించగా, అట్టి కారు నెంబర్ టీజీ తెలంగాణతో ఉన్నదని వ్యక్తి హిందీ మాత్రమే మాట్లాడుతుండగా అనుమానం తో అట్టి కారు ఓనర్ వివరాలు తెలుసుకొని, అతనితో ఫోన్లో మాట్లాడగా అట్టి వ్యక్తి రాజస్తాన్ కు చెందినవాడని తెలిసి అనుమానాస్పదంగా తిరుగుతూ పట్టుబడిన వ్యక్తిని కారుతో సహా అదుపులోకి తీసుకొని విచారించగా అతని పేరు హన్సరాజ్ మీనా అలియాస్ ధర్మేందర్



34 వృత్తి పండ్ల వ్యాపారం, నివాసం: రాజస్థాన్ రాష్ట్రం, కరోలి జిల్లా, తోడాభీం తాలూకా, అజీజ్ పూర్ గ్రామం అని తేలింది అన్నారు. అతడు తన సహచరుడు అభిషేక్ తో కలిసి ఇటీవల కామారెడ్డి టౌన్ పరిధిలోని అశోక్ నగర్ ఏరియాలో జరిగిన ఇంటి దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడన్నారు .ఈ నేరానికి ఉపయోగించిన కారు, దొంగతనం చేసిన కొన్ని బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.ఇద్దరూ నేరస్తులు గతంలో రాజస్థాన్ రాష్ట్రంలో పలు దొంగతనాలలో జైలు శిక్ష అనుభవించినట్లు తెలిపారు. ఆ తర్వాత తెలంగాణకు వచ్చి ఇక్కడ కూడా దొంగతనాలు చేయాలని యత్నించినట్లు బయటపడిందన్నారు.ఈ కేసులో ప్రధాన నిందితుడు హన్సరాజ్ మీనా ను అరెస్టు చేసి తన వద్ద నుండి 2 తులాల బంగారు ఆభరణాలను స్వాధీన పరచుకొని నిందితుడిని న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు తెలిపారు. మరో నిందితుడు అభిషేక్ కోసం ప్రత్యేక బృందాలు ఏర్పరిచామని త్వరలో అరెస్ట్ చేస్తామన్నారు. నిందితుని వద్ద1 తులం రెండు బంగారు ఉంగరాలు,1 తులం బంగారు చెవిపోగులు ఒక వివో మొబైల్ ఫోన్, ఒక స్విఫ్ట్ కారు టీఎస్ 08 హెచ్ డబ్ల్యు 9800 స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో నిందితులను పట్టుకోవడము లో చాకచక్యంగా, సమయస్ఫూర్తి తొ వ్యవహరించి నిందితులను పట్టుకున్న కామారెడ్డి పట్టణ సీఐ నరహరి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ ఎండి ఉస్మాన్ కామారెడ్డి పట్టణ ఎస్సైలు నరేష్, బాల్ రెడ్డి సిసిఎస్సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ లు మహేందర్ రెడ్డి, రాజావీర్, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కానిస్టేబుల్ లు మహేందర్ రెడ్డి, లను జిల్లా అభినందించారు.

# ఉపాధ్యాయులే భవిష్యత్తు నిర్మాతలు

**- బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వెల్లడి**

**సూర్య మోర్తాడ్**

రేపటి భవిష్యత్ నిర్మాతలు ఉపాధ్యాయులేనని, వారి భుజస్కందాలపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, బాల్కొండ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆర్మూర్ డివిజన్ ఆధ్వర్యంలో మోర్తాడ్ లోని ఆర్ అండ్ బి ఫంక్షన్ హాల్ లో శనివారం ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు శిరశినహల్ నంబులగిరి అధ్యక్షతన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై డివిజన్ పరిధిలోని పలు ప్రైవేట్ పాఠశాలలలో ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. ఒక పిల్లవాని యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుడు కొవ్వొత్తులా కరిగిపోతాడని, అలాంటి ఉపాధ్యాయుల భుజస్కందాలపైనే పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేట్ పాఠశాలలలోని విద్యార్థుల సంఖ్య అధికంగా ఉందని, ప్రభుత్వం కూడా విద్యాభి



వృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నదని అన్నారు. విద్యా ప్రమాణాల మెరుగుదలకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం లాంటి కార్యక్రమాలు చేయడం వల్ల ఆ ఉపాధ్యాయుల్లో కూడా మరింత పట్టుదల పెరుగుతుందని అన్నారు. ఒక మంచి ఉపాధ్యాయుడు కేవలం బోధనలోనే కాకుండా ఎంతోమంది పిల్లలకు ఆదర్శప్రాయుడుగా నిలిచిపోతాడన్నారు. అలాంటి వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని పిల్లలు మరింత ఉన్నత స్థాయికి ఎదిగి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు అవుతారని అన్నారు. ఇలాంటి ఉపాధ్యాయ దినోత్సవంలో జరిగే సన్మానాలు ఒక వేడుక మాత్రమే కాదని, సమాజ అభివృద్ధికి వారు చేస్తున్న త్యాగాలను అంకిత భావాన్ని గుర్తించేందుకు లభిస్తున్న ఒక గొప్ప అవకాశం అని అన్నారు. ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలు, మెమెంటులతో ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులు తమ అనుభవాలను వేదికపై పంచుకున్నారు. అకుంఠిత దీక్షతో పనిచేస్తున్న ఉపాధ్యాయులంతా సన్మాన గ్రహీతలేనని వారిని ప్రోత్సహించడానికే ఈసారి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆర్మూర్ డివిజన్ సంఘం అధ్యక్షులు సభాధ్యక్షులు నంబుల గిరి అన్నారు. డివిజన్ పరిధిలోని 46 పాఠశాల నుంచి 90 మంది ప్రైవేట్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి, యూనియన్ వ్యవస్థాపకులు లిటిల్ ఫ్లవర్ షఫీ, కార్యదర్శి,మిస్మీ రవీందర్, ట్రెజరర్ విజ్ఞాన హరీష్ తో పాటు అన్ని మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిద్ధిరామేశ్వర ఆలయంలో శనీశ్వరుడికి ప్రత్యేక పూజలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని శ్రీసిద్ధిరామేశ్వర ఆలయంలో భాద్రపద మాస కృష్ణపక్షం సందర్భంగా శనివారం ఆలయంలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కొడగండ్ల రామగిరి శర్మ ఆధ్వర్యంలో శనీశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అల్పాహారాన్ని అందజేశారు.

## శిథిలావస్థ ఇళ్లలో ఉన్న ప్రజలను అప్రమత్తం చేయాలి

**సూర్య- బిక్కనూర్**

బిక్కనూర్ మండల పరిధిలోని శిథిలావస్థలో ఉన్నటువంటి ఇళ్లలో నివసించే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికంగా కురిసే వర్షాల వలన వారికి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని వారికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించి సురక్షిత ప్రాంతాలకు పంపించాలని టిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు దేవర లక్ష్మి అధికారులకు పత్రికాముఖంగా విన్నవించడం జరిగింది. భారీ వర్షాల కారణంగా రెండు రోజుల క్రితం శిథిలావస్థలో ఉన్నటువంటి గోడ కూలి ఒక వ్యక్తి మృతి చెందడం జరిగిందని మళ్లీ అలాంటి స్థితి కలగకుండా చూడాలని తెలియజేశారు.

## గోయాజ్ సిల్వర్ జువెలరీ షోరూం ను ప్రారంభించిన హీరోయిన్ ఐశ్వర్య

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ నగరంలోని హైదరాబాద్ రోడ్‌లోని గోయస్ సిల్వర్ జువెలరీ షోరూం ప్రారంభోత్సవానికి ప్రముఖ నిర్మాత దిల్ రాజు కూతురు హన్షిత రెడ్డితో కలిసి హాజరయ్యారు. అభిమానుల కోరిక మేరకు నృత్యం చేసి ఆకట్టుకున్నారు.దేశంలోనే లార్జెస్ట్ సిల్వర్ జ్యువెలరీ షో రూమ్ గోయాజ్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాన నగరాలతో నిజామాబాద్ పోటీ పడుతోందని నటి ఐశ్వర్య పేర్కొన్నారు.

## రెండో శనివారం ప్రైవేట్ పాఠశాలలు.. మండిపడ్డ పిడిఎస్యు అధ్యక్షుడు బాలరాజు

**సూర్య బాన్సువాడరూరల్.**




ప్రయివేట్ విద్యాసంస్థలను రెండో శనివారం నాడు కొనసాగించడం విడ్డూరమని,విద్యాశాఖ అధికారు లు చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలు తప్పవనీ పి డి ఎస్ యు ఉమ్మడి జిల్లాఅధ్యక్షులు బాలరాజ్ హెచ్చరించారు. బాన్సువాడ డివిజన్ పరిధిలోని మండల కేంద్రాల్లో రెండో శనివారం ప్రయివేట్ విద్యాసంస్థలు కొనసాగడంపై ఆయన మండిపడ్డారు.సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటిం చిన, విద్యార్థులకు, ప్రభుత్వ అధికారులకు సెలవు ఉన్నప్పటికీ, ప్రయివేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నియమాలను లెక్క చేయకుండా, స్వేచ్ఛగా నడిపి స్తూ విద్యార్థులను అడ్మిషన్ పేరుతో ఉపయోగించుకునే కుట్రలకు పాల్పడు తున్నారని ఆరోపించారు.ఇలాంటి చర్యలు విద్యార్థుల ప్రయోజనాలకు వ్యతి రేకంగా ఉండటంతో, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి, రెండో శనివారం నాడు కొనసాగుతున్న ప్రయివేట్ విద్యాసంస్థలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో, విద్యార్థుల హక్కుల కోసం ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందన్నారు.

## ఎస్.ఐ గా రాజు బాధ్యతలు స్వీకరణ

**సూర్య రాజంపేట**



రాజంపేట ఎస్.ఐ రాజు శనివారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. కామారెడ్డి జిల్లా పిట్లం లో ఎస్సైగా విధులు నిర్వహించిన రాజు సాధారణ బదిలీల్లో బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన దత్రది గౌడ్ జిల్లా హెడ్ క్వార్టర్ కు బదిలీపై వెళ్లారు. నూతన ఎస్సై రాజు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టు 2 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

**- ప్రధాన కాలువ ద్వారా 1000 క్యూసెక్కుల నీటి విడుదల**

**సూర్య నిజాంసాగర్**

నిజాంసాగర్ ప్రాజెక్టు 2 వరద గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతోంది. శనివారం సాయంత్రానికి నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 11,887 క్యూసెక్కుల వరద నీరు ఇన్ ఫ్లో గా వచ్చి చేరుతున్న ట్లు నీటిపారుల శాఖ ఏఈఈ అక్షయ్ తెలిపారు నిజాంసాగర్ ప్రాజెక్టు నీటిమట్ట సామర్థ్యం 1405 అడుగులకు గాను 1404.71 అడుగులు, టి.ఎం.సిలలో 17.80కు గాను 17.38 టీఎంసీల నీరు ప్రాజెక్టులో నిల్వ ఉన్నట్లు ఆయన తెలిపారు. నిజాంసాగర్ ప్రధాన కాలువ ద్వారా 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామన్నారు. దిగువ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## విద్యుత్ ఘాతంతో మూడు గేదెలు మృతి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని భవానిపేట్ గ్రామానికి చెందిన మూడు గేదలు శనివారం ప్రమాదవశత్తు కరెంట్ షాక్ తగిలి మృతి చెందాయని గ్రామస్థులు తెలిపారు.వారు తెలిపిన వివరాలు ఈ విదంగా ఉన్నాయి.గ్రామ శివారులోని గ్రామానికి చెందిన మాదిగ బాలయ్య పొలం వద్ద బోరు మోటార్ కు సంబంధించిన సర్వీస్ వైరు తెగిపోయి ఫినిషింగ్ వైర్ పై పడటంతో అటుగా మేతకు వెళుతున్న గేదెలకు ఆ వైరు తగిలి ఆకుల సురేందర్, గుంద్ర సత్యనారాయణ, గుంద్ర పరందాములు గేదెలు మృతి చెందాయన్నారు.వాటి విలువ సుమారు 3 లక్షల వరకు ఉంటుందన్నారు.సంఘటన స్థలానికి లైన్మెన్ పాండు,జేఎల్ఎం రాజు వచ్చి గేదెలను పరిశీలించి మృతికి గల కారణాలు తెలుసుకొని నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అదుకోవాలని గ్రామస్థులు కోరారు.

## ఎస్సారెస్పీని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తులు

**- జడ్జీలతో భేటీ అయిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం పోచంపాడ్ లో గల శ్రీరాంసాగర్ ప్రాజెక్టును రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.సామ్ కోషి, జస్టిస్ సృజన శనివారం సందర్శించారు. పొరుగున ఉన్న నిర్మల్ జిల్లాలో పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఎస్సారెస్పీని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తులను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్టును సందర్శించిన అనంతరం, హైకోర్టు జడ్జిలు కలెక్టర్ తో భేటీ అయ్యి ఎస్సారెస్పీ ప్రాజెక్టు గురించి, జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

## శిథిలావస్థ లో గల ఇళ్లలో పట్టణ ప్రజలు నివసించరాదు, జాగ్రత్త!

**- మున్సిపల్ కమిషనర్**

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోగల శిథిలావస్థలో ఉన్నటువంటి ఇళ్లలో నివసించే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను అప్రమత్తం ఉండాలని పట్టణ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ సూచించారు , గత కొన్ని రోజుల నుండి అధికంగా కురిసే వర్షాల వలన పురాతన గృహాలు శిథిలావస్థకు చేరుకున్నాయి, వాటితో ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ముందు జాగ్రత్తగా ఉండాలి, వాటిలో నివసించే రాదని ఈ సందర్భంగా తెలియజేశారు , ప్రతి వార్డులో ఇన్చార్జి ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించడం జరిగింది.

## తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానానికి విరాళం అందజేసిన భక్తులు

**సూర్య,బీర్కూర్**



తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానానికి బోధన్ పట్టణానికి చెందిన కామేపల్లి ప్రశాంత్, ప్రవళిక వాస్తవ్యులు ఆలయ ధర్మకర్త అయినటువంటి పోచారం శ్రీనివాసరెడ్డికి 1,11,111 రూపాయలను అందజేశారు. భక్తులు కానుకల రూపంలో అందజేయడం చాలా సంతోషకరమని ప్రతిరోజు దేవస్థానంలో నిత్య అన్నదానం కొరకు దాతలు ఇంకా ముందుకు రావాలని ఆయన తెలిపారు. దాతలకు శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోచారం భాస్కర్ రెడ్డి, శంబు రెడ్డి, స్థానిక నాయకులు,భక్తులు తదితరులు ఉన్నారు.

# పోలీస్ స్టేషన్ల పాలైన రైతులు

- పోలీస్ స్టేషన్లో రైతులను కూర్చోబెట్టి యూరియా టోకెన్లు పంపిణీ.
- బీబీపేట్ మండల కేంద్రంలోని శనివారం నాడు సొసైటీ వద్దకు యూరియా కోసం భారీగా తరలివచ్చిన రైతులు
- రైతులను కట్టడి చేయలేక, పోలీస్ స్టేషన్లో టోకెన్లు పంపిణీ చేస్తున్న సొసైటీ సిబ్బంది.
- కేవలం 600 బస్తాల యూరియా మాత్రమే రావడంతో, ఎవరికి పంపిణీ చేయాలో అర్ధంకాక చేతులెత్తేసిన సొసైటీ సిబ్బంది.
- రైతులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం.

**సూర్య బీబీపేట్**

బీబీపేట్ మండల కేంద్రంలో రైతులు యూరియా కోసం ప్రాధమిక సహకార సంఘం వద్ద ఉదయం 4గంటల నుండి లైన్ లో నిలబడడం జరిగింది రైతులను అక్కడినుండి బీబీపేట్ పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లి యూరియాకోసం పోలీస్ స్టేషన్ లో రైతులను లైన్ లో కూర్చుండబెట్టారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్ మరియు మాజీ బీబీపేట్ ఎంపీపీ పసులాది బాలమణి లోపలికి వెళ్లి రైతుల సమస్యలు తేలుసుకోవడానికి వెళ్తే వారిని పోలీసులు అడ్డుకోవడం జరిగింది. ఇది కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రజా



పాలన నేడు తెలంగాణ లో రైతులు యూరియా కోసం రోజులు గంటల తరబడి లైన్ లో నిలబడుతున్న పరిస్థితి నేడు తెలంగాణ లో ఏర్పడింది రైతుల పైన కపట ప్రేమతో రైతులను మోసం చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి నిదర్శనం రైతుల గురించి నోరు విప్పని వ్యవసాయ శాఖ మంత్రి ఈ తెలంగాణ లో వ్యవసాయ శాఖ మంత్రివర్యులు అసలు ఉన్నాడా లేడా అనే సందేహం తెలంగాణ ప్రజానీకానికి సందేహం గా మారింది రైతులు తెలంగాణ లో గతంలో రైతులకు కెసిఆర్ గారు ఎలాంటి కొరత లేకుండా అందించడం జరిగింది ఇ ప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కండ్లు తెరిచి రైతులకు యూరియా అందించాలి రైతులకు పోలీస్ స్టేషన్ లో యూరియా కి టోకెన్స్ ఇవ్వడం విడ్డురం అన్నారు.

# జోస్ ఆలుక్కాస్ సామాజిక సేవలు అభినందనీయం...

**- ఎంపీ అర్వింద్ ధర్మపురి -ఘనంగా మూడవ వార్షికోత్సవ వేడుకలు**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సమాజంలో విద్య వైద్య రంగాలకు జోస్ ఆలుక్కాస్ సంస్థ చేస్తున్న సేవ కార్యక్రమాలు అభినందనీయమని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి కొనియాడారు. శనివారం జోస్ ఆలుక్కాస్ జువెలరీ షోరూం మూడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ అర్వింద్ ధర్మపురి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా జిల్లాలోని ప్రాధాన్యతా రంగాలైన ఆసుపత్రులకు, పాఠశాలకు అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమకూరుస్తున్నారని కొనియాడారు. ప్రస్తుతం మూడో వార్షికోత్సవ పురస్కరించుకొని చేపడుతున్న కార్యక్రమాలు స్పూర్తిదాయకంగా నిలవడం గర్వకారణం అన్నారు. నాలుగు ప్రభుత్వ పాఠశాలకు సుమారు రూ. 6 .96 లక్షల విలువగల కంప్యూటర్ లు,




డిజిటల్ టీవీ, తాగునీటి శుద్ధి యంత్రం లాంటి మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు వెచ్చించడం హర్షణీయం అన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. బంగారు, వజ్రాభరణాల వ్యాపారంలో నమ్మకమైన సంస్థగా ప్రఖ్యాతి గడించిన జోస్ ఆలుక్కాస్ జువెలరీ షోరూం వ్యాపారం లో అభివృద్ధి చెంది సమాజ సేవలను విస్తరించాలని కోరారు. ప్రతి ఒక్కరు సంస్థ చేస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజసేవలో వివిధ రంగాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మూడో వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 13 నుంచి 19 వరకు ప్రత్యేక ఆఫర్లు అందజేస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రతి రూ. 75 వేల విలువగల బంగారు ఆభరణాలు కొనుగోలు పై ఒక గోల్డ్ కాయిన్ ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం వివిధ పాఠశాలకు ఎంపీ చేతుల మీదుగా సిఎస్ఆర్ ఫండ్ చెక్కులను అందజేశారు. కేక్ కట్ చేసి మూడో వార్షికోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ దనిష్, అసిస్టెంట్ మేనేజర్ సజయ్, అకౌంట్స్ మేనేజర్ జితిన్, పిఆర్ఓ పిప్పెర నరేందర్, తదితర సిబ్బంది, ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆటోల చోరీ కేసులో అంతర్ జిల్లా దొంగల అరెస్ట్, రిమాండ్

**- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఆటోల చోరీకి పాల్పడిన కేసులో ఇద్దరు అంతర్ జిల్లా దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు. నాగిరెడ్డిపేట మండలం గోపాల్?పేట గ్రామంలో ఈనెల 11న






అర్ధరాత్రి గ్రామానికి చెందిన తాడేపల్లి కృష్ణకు సంబంధించిన టీఎస్ 15యూసీ 4621 నంబరు బజాజ్ ప్యాసింజర్ ఆటోను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మాల్తుమ్మెద శివారులో శనివారం పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా పోలీసులను చూసి పారిపోతున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకుని విచారించారు. పోలీసుల విచారణలో నాగిరెడ్డిపేట మండలంలో చోరీ చేసిన ఆటో, మెదక్ జిల్లాలో చోరీ చేసిన రెండు ఆటోలు, భిక్కనూర్ లో చోరీ చేసిన ఆటో మొత్తం నాలుగు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం మంచిప్ప గ్రామానికి చెందిన కనుగుల(కుమ్మరి) రాజు, నిజామాబాద్ మండలం గూపన్‌పల్లి గ్రామానికి చెందిన కొల్ల దుర్గారాజులను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుంచి రూ. 2.45 లక్షల విలువ చేసే నాలుగు ఆటోలను, 2 మొబైళ్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. ఇందులో కనుగుల రాజుపై కరీంనగర్ జిల్లాలో 12, జగిత్యాలలో 3, నిజామాబాద్ జిల్లాలో 3, కామారెడ్డి, మెదక్ జిల్లాలో ఒకటి చొప్పున మొత్తం 20 కేసులు ఉన్నాయన్నారు. కేసును త్వరితగతిన ఛేదించిన నాగిరెడ్డిపేట పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు..

## సామాజిక మాధ్యమంపై అవగాహన సదస్సు

**సూర్య మాక్లూర్**

మండలంలోని ముత్యంపల్లి, అమ్రాద్ గ్రామాలలో ఉమెన్స్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా సామాజిక మాధ్యమంపై షీ టీం ఎస్ఐ స్రవంతి అవగాహన కల్పించారు. అలాగే గ్రామంలో పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు మాధవి, మమత, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రెండవ రోజు గణిత సంస్కృతి విజ్ఞానమేల

**సూర్య కామారెడ్డి టౌన్**



స్థానిక శ్రీ సరస్వతీ విద్యా మందిర్ హై స్కూల్ కామారెడ్డి లో మూడు రోజుల సైన్స్ ఫెర్ లో భాగంగా రెండవ రోజు, శనివారం రోజున అట్టహాసంగా జరిగింది ఈ కార్యక్రమానికి శ్రీ ఎస్ రాజు జిల్లా విద్యాశాఖ అధికారి విచ్చేసి మాట్లాడుతూ ఇలాంటి సైన్స్ ఫేర్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్నటువంటి సృజనాత్మకత బయటపడుతుందని తెలిపారు. ఇలాంటి సైన్స్ ఫెరు దేశ నూతన నిర్మాణానికి నూతన ఆవిష్కరణలకు పునాదులు అవుతాయని తెలిపారు. ఈ సైన్స్ ఫేర్ వీక్షించడానికి పట్టణంలోని వివిధ పాఠశాలలైన వాగ్దేవి విద్యాలయం, ఎస్. పి .ఆర్ స్కూల్, ఆర్చిడ్స్ స్కూల్, లిటిల్ స్కాలర్స్ స్కూల్ విద్యార్థులు రావడం జరిగింది తరువాత జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతోగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు (ప్రాంత శైక్షణిక్ ప్రముఖ్) శ్రీ గంగారెడ్డి , శ్రీ గీరెడ్డి హరిస్మరణ్ , శ్రీ గీరెడ్డి రాజి రెడ్డి ,శ్రీ రంజిత్ మోహన్ , శ్రీ భాస్కర్ రావు , శ్రీ గోవర్ధన్ రెడ్డి , వివిధ విభాగాల శైక్షణిక్ ప్రముఖ్ లు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ నాగభూషణం , అకాడమిక్ ప్రిన్సిపాల్ శ్రీ నాగేష్ , వివిధ పాఠశాలల మాతాజీలు, ఆచార్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**సూర్య కామారెడ్డి టౌన్:**

కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 15, 16వ తేదీలలో బిఏ/ బీకాం/ బీఎస్సీ/ బి బి ఏ డిగ్రీ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ తెలిపారు. శనివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ కళాశాలలో మిగిలిన సీట్ల కొరకు ఈనెల 15, 16 తేదీల్లో అడ్మిషన్లు ఉంటాయని, ఇప్పటి వరకు ఏ ఇతర కళాశాలలో డిగ్రీ అడ్మిషన్ పొందని విద్యార్థులకు మెరిట్ కం రోస్టర్ ఆధారంగా సీట్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. స్పాట్ అడ్మిషన్లకు హాజరయ్యే అభ్యర్థులు టి.సి, ఇంటర్, ఎస్ఎస్ సి మెమో, బోనఫైడ్, ఆదాయ, కుల ధ్రువీకరణ, ఆధార్, పాస్ పోర్ట్ సైజ్ (కలర్ 2 ) ఒరిజినల్ సర్టిఫికెట్ తో పాటు వాటి జిరాక్స్ కాపీలను తీసుకురావాలని సూచించారు. ఈ సదావకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎల్లారెడ్డిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ

**- కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన ఎస్సై( 2) సుబ్రహ్మణ్య చారి**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో శనివారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఎల్లారెడ్డి ఎస్సై (2) సుబ్రహ్మణ్య చారి ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టి ముగ్గురిని పట్టుకున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన ఆ ముగ్గురిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై(2) సుబ్రహ్మణ్య చారి మాట్లాడుతూ ప్రాణాలతో ఆడుకునే డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి నిబంధనల ను ఉల్లంగించే వారిని అస్సలు వదిలిపెట్టేది లేదని ఎంతటి వారైనా సరే నియమాలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఆయనతో పాటు పోలీస్ సిబ్బంది రమేష్, సంతోష్, అర్చన, స్వామి గౌడ్ పాల్గొన్నారు.

## ఏఎంసి డైరెక్టర్ ను పరామర్శించిన కామారెడ్డి జిల్లా ఎస్టి సెల్ ఉపాధ్యక్షులు లోక్యా నాయక్

**సూర్య నిజాంసాగర్**



పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలరాం నాయక్ ను దూప్ సింగ్ తాండ గ్రామపంచాయతీ పరిధిలోని అవుసుల తాండాలో ఆయన స్వగృహంలో శనివారం కామారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు బానోత్ లోక్యానాయక్ పరామర్శించారు. అనంతరం గిర్నితాండ లో దశరథ్ నాయక్ ను ఆయన పరామర్శించారు ఇటీవల ఇద్దరికీ హార్ట్ సర్జరీ కావడంతో విషయం తెలుసుకున్న ఆయన స్థానిక కార్యకర్తల తొ కలసి వెళ్లి ఇద్దరిని పరామర్శించారు. అనంతరం బాధితులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతా రావు తో ఫోన్లో మాట్లాడించగా ఎమ్మెల్యే వారి ఆరోగ్య పరిస్థితిని, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ నగర్ మండల బంజారా సేవ సంఘం అధ్యక్షులు రామావత్ గోపి సింగ్, గ్రామ అధ్యక్షులు జక్మల్ నాయక్, సాయ గౌడ్ , జనరల్ సెక్రెటరీ రాజు, ఓంకార్ నాయక్, రామ్ సింగ్ నాయక్, సరియానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ చెక్కు అందజేత

**సూర్య నసురుల్లాబాద్.**



నస్రుల్లాబాద్ మండలం మిర్జాపూర్ గ్రామానికి చెందిన సబ్బిడి హన్మండ్లు పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ చేయించుకోగా ఇటీవల మరణించడంతో ఆయన భార్య సబ్బిడి జయశ్రీ నామినిగా ఉండడంతో రూ.5,26,000 క్లెయిమ్ చెక్కును గ్రామస్థుల సమక్షంలో పోస్టల్ శాఖ అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా బోధన్ పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ జాదవ్ ప్రకాష్ మాట్లాడుతూ, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా ప్రమాద బీమా, ఆరోగ్య భీమా వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయని, కేవలం ఒక సంవత్సరం ప్రీమియం చెల్లించిన వ్యక్తికి మొత్తం భీమా సొమ్ము బోనస్‌తో సహా అందడం పోస్టల్ శాఖ ప్రత్యేకత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధి గంగాధర్, సోమయ్య చారి, జంగిలి శీను, సబ్‌పోస్ట్‌మాస్టర్ గంగాధర్, రూపేష్, సూర్యకాంత్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గువ్వ బుచ్చయ్య మృతి పార్టీకి తీరని లోటని, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన గువ్వ బుచ్చయ్య కుటుంబ సభ్యులను పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు నర్సింలు యాదవ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గాండ్ల సిద్ధిరాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యం, పార్టీ నాయకులు అందె దయాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు నరేష్ తదితరులు ఉన్నారు

## ప్రభుత్వ అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలి

**సూర్య- బిక్కనూర్**



మండలంలో ఇటీవల కాలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాణ నష్టంతో పాటు పెద్ద ఎత్తున ఆస్తి నష్టం సంభవించడం దురదృష్టకరమని, మండల బిఆర్ఎస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు దేవర లక్ష్మి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ మండలంలోని శిథిలావస్థకు చేరిన ఇండ్లను గుర్తించి అందులో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలలో పునరావాసం కల్పించాలని కోరారు. వర్షాల వల్ల నష్టపోయిన వారికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి పార్టీలకు అతీతంగా ఆదుకోవాలని, ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందించాలని ఆమె కోరారు

## వ్యవసాయ శాఖ మంత్రి, ఎంపీ ని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కార్‌ను శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృ ద్ధి,రైతుసమస్యలు,పలు స్థానిక అంశాలపై చర్చించినట్లుతెలిపారు.నాయకులు తమ నియోజ కవర్గ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో మాసాని శ్రీనివాస్ రెడ్డి,మంత్రి గణేష్, కొత్తకొండ భాస్కర్, అంబర్ సింగ్,నందు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా హిందీ దివాస్ వేడుక

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో హిందీ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ లక్ష్మీబాయి అధ్వర్యం లో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతు లు అందజేశారు. ఈసందర్భంగా ఆమె హిందీ భాషా ప్రాముఖ్యత, బాషా నైపుణ్యత, గొప్పతనం గురించి వివరిస్తూ దేశంలో ఎక్కు వగా మాట్లాడె భాష హిందీ అని అందుకే హిందీ భాషను జాతీయ భాషగా గుర్తించారన్నారు.హిందీ భాషను ప్రతి ఒక్కరూ మాట్లాడం నేర్చుకోవాలని, నేర్చుకున్నట్లైతే భారతదేశంలోని ఏప్రాంతంలోనైన ప్రజలతో ఇబ్బంది లేకుండా భావ ప్రకటన చేయవచ్చని, జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీ పరీక్షలు రాసుకోవడం సులభ తరం అవుతుందని, పాఠశాల దశనుండి చదవడం, రాయడం, మాట్లాడడం, నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త అయ్యాల సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ మంజుల,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ర్యాగట్లపల్లిలో గుప్తనిధుల కోసం తవ్వకాలు కలకలం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని ర్యాగట్లపల్లి గ్రామంలో గుప్త నిధుల తవ్వకం శనివారం కలకలం సృష్టించింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం భిక్కనూరు ర్యాగట్లపల్లి, మెదక్ జిల్లా రామాయంపేట చెందిన దాదాపు పదిమంది ముఠాగా ఏర్పడి ర్యాగట్లపల్లి గ్రామంలో పురాతన బసవేశ్వర ఆలయంలో శనివారం మధ్యాహ్నం జెసిబి తో తవ్వకాలు జరుగుతుండగా గ్రామస్తులు గుర్తించి పెద్ద ఎత్తున అక్కడికి చేరుకోవడంతో గమనించి నూట సభ్యులు పారిపోతుండగా వారిని పట్టుకుని జెసిబి తో పాటు పోలీసులకు అప్పగించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత చాలా సంవత్సరాలుగా ఈ ఆలయం వద్ద గుప్తనిధుల కోసం పలువురు తవ్వకాలకు పాల్పడుతున్నారని, తమ గ్రామస్తులంతా నిఘా పెట్టి కాపలా కాస్తున్నామని తెలిపారు. ఈ గుప్త నిధులు తవ్వుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్‌కు చేరుకొని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు. ఏది ఏమైనా గుప్త నిధుల కోసం మండలంలో తవ్వకాలు జరపడం సంచలనం సృష్టించింది.

## కంచె లేని ట్రాన్స్ ఫార్మర్

**సూర్య మాక్లూర్**



జనావాసాల్లో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ బయపెడుతున్నది. ఎత్తులో బిగించాల్సిన వాటిని నేలపై,గజం ఎత్తులో కంచె లేకుండా ఏర్పాటు చేయడంతో మాక్లూర్ మండలం అమ్రాద్ గ్రామంలో డేంజర్ గా మారింది.రద్దీ ఉండే ప్రాంతంలో ట్రాన్స్ ఫార్మర్ ఉండటం,వానలు పడుతుండటం,సమీపం నుంచే రాకపోకలు సాగిస్తుండటంతో ఎప్పుడేం జరుగుతుందో తెలియని పరిస్థితులు ఉన్నాయి.దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళన చెందుతుండగా,ఏమైనా జరిగితే అధికారులు పట్టించుకుంటారా..?అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్స్ ఫార్మర్ చుట్టు కంచె ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## పిసిసి అధ్యక్షుని కలిసిన నాయకులు

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయ కులు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని శనివారం మర్యా ద పూర్వకంగా కలిశారు. శాలువా పూలమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా బాన్సువాడ రాజకీయ పరిస్థితుల గురించి ఆయన ఆరా తీసినట్లు నాయకులు వివరించారు.ఇటీవల కురిసిన వర్షాలతో నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో పంట నష్టం జరిగిందని, రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొత్తకొండ భాస్కర్, అంబర్ సింగ్, మాసాని శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, మంత్రి గణేష్ పాల్గొన్నారు.

## బరసా కార్యకర్త అయ్యన్న గారి భరత్ ను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని అయ్యన్నగారి అనురాధ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే కుటుంబ సభ్యులను పరామర్శించాడనికి శనివారం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఎల్లారెడ్డిపట్టణ కేంద్రం లోని బారాస కార్యకర్త అయ్యన్న గారి భరత్ కి అక్క అకాల మృతి చెందడంతో పరామర్శించి ఓదార్చారు కుటుంబ సభ్యులను ప్రగాఢ సాను భూతి తెలియజేశారు బారాస పార్టీ పరంగా అన్ని విధాలుగా ఆదుకుం టామని ఆయన పేర్కొన్నారు ఆయన వెంట ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ గుప్త సొసైటీ అధ్యక్షులు ఏగుల నర్సింలు ఇమ్రాన్, చాంద్ పాషా, బంగారు రాజు, బర్కత్ ,తో పాటు తదితరులు ఉన్నారు

## వరద బాధితులకు రామకృష్ణ మఠం చేయూత

**సూర్య- బిక్కనూర్**



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో 61 ఇండ్లు కూలిపోవడంతో విషయం తెలుసుకున్న హైదరాబాదులోని రామకృష్ణ మఠం సభ్యులు శనివారం ఎమ్మార్వో సునీతా దేవి ఆధ్వర్యంలో నెలకు సరిపడా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ రామాదండు ప్రతినిధులు తమ్మలి సాయికుమార్, గొల్ల రమేష్, రామకృష్ణ మఠం సభ్యులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సన్నిధాన నిర్మాణానికి విరాళాల వెల్లువ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప సన్నిధాన నిర్మాణానికి శనివారం భక్తులు పెద్ద ఎత్తున విరాళాలను అందజే శారు. గ్రామానికి చెందిన ఏనుగు చంద్ర రెడ్డి 50 వేల రూపాయల విద్యుత్ సామాగ్రిని అందజేశారు. ఏనుగు రామ్ రెడ్డి 25 వేల నగదును అందజేయగా, నిజామాబాద్ నగరానికి చెందిన పీతాంబర్ గౌడ్-శైలజ దంపతులు 10 వేల రూపాయలను, సిద్దిపేటకు చెందిన రుచిత- అవినాష్ గౌడ్ దంపతులు 15 వేల రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప సన్నిధాన నిర్మాణానికి విరాళాలు అందజేసిన భక్తులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## వ్యాధుల నివారణకు పరిసరాల శుభ్రత అవసరం

**సూర్య- బిక్కనూర్**



సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెంద కుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మండలంలోని పెద్దమల్లారెడ్డి ఆరోగ్య ఉపకేంద్ర ఏఎన్ఎం హేమలత చెప్పారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల వైద్యాధికారి హేమీమా ఆదేశాల మేరకు ముందస్తుగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమున్నవారికి మందులు పంపిణీ చేసి తగు సూచనలు సలహాలు చేశారు. ఆరోగ్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ఉన్నారు.